# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 349 పేజీలు - 6 శుక్రవారం 08 నవంబర్ 2024


## జనగణనలో కులగణన చేపట్టాలి

● పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 7 :** కేంద్రప్రభుత్వం త్వరలో చేపట్టనున్న జనగణనలోనే కులగణనను చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి రిజర్వేషన్లు కల్పించాలని కోరా రు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల అమలు తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం




## 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత



● పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా పరిస్థితి ● ధాన్యం కొనే దిక్కులేక రైతుల అవస్థలు

● దళారుతలో కుమ్మక్కయిన మిల్లర్లు ● సంస్థాగతంగా బిజెపి బలోపేతం చేయాలి

● ప్రజల సమస్యలపై ఎక్కడిక్కడ పోరాటాలు ● పార్టీ కార్యశాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 7 :** రాష్ట్రంలో 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నా రు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయా రని వివరించారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలులో విఫలం అయ్యారని అన్నారు. సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేసుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల పక్రియపై కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు, రిటర్నింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కిషన రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం చేస్తోం దని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయని చెప్పారు. భాజపాకు సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళ, యువత, రైతుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం

వివరాలు 2లో

## తెలంగాణలో పలువురు డీఎస్పీల బదిలీ




**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 7 :** తెలంగాణలో పలువురు డీఎస్పీ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు డీజీపీ ఇవాళ (గురువారం) ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న అధికారి ఎస్‌ఆర్ దామోదర్ రెడ్డిని అంబర్‌పేట్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ప్రస్తుతం జగిత్యాల డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న జీ మహేశ్ బాబుని కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు.

వివరాలు 2లో

## జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే....

● యోగా చేసి ట్రిమ్ముగా తయారై వస్తా

● నీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు

● ఈ రేసింగ్‌తో హైదరాబాద్ ఇమేజ్ పెంచా

● మెఘా కంపెనీపై కేసు పెట్టే దమ్ముందా

● మీడియా సమావేశంలో కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 7 :** జైలుకు వెళ్లేందుకు నాకు ఎలాం టి అభ్యంతరం లేదని బిఆర్‌ఎస్ నేత కేటీఆ ర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా మీద ఎందుకు కేసులు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లా డారు. ఫార్ములా–ఈ రేస్ విషయంలో మీడియాకు చెప్పిందే.. అక్కడ చెబుతా. గవర్నమెంట్‌గా నిర్ణయం తీసుకున్నానని చెబుతాను. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి దృష్ట్యా నిర్ణయం తీసుకున్నాను. నా మీద కేసులు ఎందుకు పెడుతావ్.. హైదరాబాద్ ఇమేజ్ పెంచినందుకా..? లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చినందుకా..? ప్రపంచపటంలో హైదరాబాద్‌ను నిలబెట్టి నందుకా..? బెంగళూరును దాటి హైదరా బాద్‌లో ఐటీ ఎగుమతులు పెంచినం దుకా..? పారిపోతాయన్న కంపెనీలను కాపాడినందుకా..? దిగ్గజ కంపెనీలకు డ్రీమ్ డెస్టినేషన్‌గా మార్చినందుకా..? కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర పిల్లల భవిష్య త్‌కు బంగారు బాటలు వేసినందుకా..? అని సూటిగా ప్రశ్నించారు. అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేదు. నువ్వు ఎన్ని వేషాలు వేసినా.. మేం నిన్ను విడిచిపెట్టం. ఆరు గ్యారెంటీలను

వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి ఒకే ఒక్కడు

● పుస్తకాన్ని ఆవిష్కరించిన పిసిసి చీఫ్



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 7 :** సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు పుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కూమా ర్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు పుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు పుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని .. ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్పుపూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

## కుటుంబ సర్వేను విజయవంతం చేయండి



● చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులకు సిఎస్ ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 7 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్ధితో కృషిచేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై గురువారం ప్రత్యేకాధి కారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఈ సర్వేకు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేసే పక్రియ రేపటితో పూర్తవుతుందని, ఈ నెల 9 నుండి అసలు సర్వే మొదలవుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు జిల్లా కలెక్టర్లు, సర్వే నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వే పక్రియని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ సర్వేలో ప్రతీ ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ ప్రజలను చైతన్యపర్చేలా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

## వ్యాపారానికి కాదు.. గుత్తాధిపత్యానికి వ్యతిరేకం



● బిజెపి విమర్శలపై రాహుల్ స్పష్టీకరణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్ 7 :** తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే ‘ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యాపారంలో గుత్తాధిపత్యం కారణంగా మిగతా వారు అవకాశాలు కోల్పోతారని అన్నారు. భాజపా లోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తానని అన్నారు. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం అన్నారు. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించ డానికి తాను పూర్తిగా విరుద్ధం అన్నారు. మేనేజిమెంట్ కన్‌స్టలెంట్‌గా నా కెరీర్‌ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను‘ అని పేర్కొంటూ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్‌ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయ్యిందని అభిప్రాయపడ్డారు. అనేకమంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ దీనిపై వివరణ ఇచ్చారు.

## అత్తాపూర్‌లో సీపీ అవినాష్ మహంతి ఆకస్మిక తనిఖీ

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 7 : అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. స్టేషన్‌లోని ఫైల్స్‌ను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఆరా తీశారు. డ్రగ్స్, గంజాయి విక్రయాలపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని, కమిషనరేట్ పరిధిలో ఇదే అత్యంత సీరియస్ సమస్యగా మారుతోందదన్నారు. అందరూ సీరియస్‌గా పనిచేయాలని, అనుమానిత ప్రాంతాలు, వ్యక్తులపై నిఘా వేసి ఉంచాలని పోలీసులను ఆదేశించారు. కేసుల దర్యాప్తు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండొద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు వివరించాలని ఆదేశించారు.

## ఏసీబీకి చిక్కిన మహబూబ్‌నగర్ డీఈవో

### రూ. 50 వేలు లంచం తీసుకుంటు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రవీందర్

తొలి అక్షరం/మహబూబ్‌నగర్,నవంబర్ 7: ఓ ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్ గురువారం ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉపాధ్యాయుడికి దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈఓకు విజ్ఞప్తి చేశాడు. డీఈవో రూ.50,000 లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు ఉపాధ్యాయుడు ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్‌ను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న డీఈవో ఇంటికి వెళ్లి 50 వేల రూపాయలు ఇస్తుండగా డీఎస్పీ కృష్ణ గౌడ్ బృందం డీఈఓను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రూ.50 వేలు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

## కులగణన సర్వేలో అంతా పాల్గొనాలి: మంత్రి సీతక్క

తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 7 : రాష్ట్రంలో ప్రారంభమైన కులగణన సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని, ఊరూరా ఉత్సాహంగా, ఉద్యమంగా కార్యక్రమం సాగాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఆకాంక్షించారు.దేశంలో కులగణనకు మొదటి అడుగు తెలంగాణలో పడిందని, దీంతో ప్రజల స్థితిగతులు తెలుస్తాయని చెప్పారు. ప్రతీ ఒక్కరు తమ సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా అన్ని రంగాల్లో అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని సీతక్క తెలిపారు.


## భారత ప్రధానమంత్రిని కలిసిన జూపల్లి రామేశ్వర్ రావు...



తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 7 : మై హోమ్ గ్రూప్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు, కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ జూపల్లి రామురావు గురువారం (నవంబర్ 7న) ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలిశారు. జూపల్లి రామేశ్వర్ రావు, రాముురావు.. ప్రధాని మోదీని ఘనంగా సత్కరించారు. శాలువాతో ఆయన్ను సత్కరించి.. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి విగ్రహ జ్ఞాపికను బహుకరించారు. ప్రధాని మోదీ.. జూపల్లి రామేశ్వర్ రావు, రాముురావుతో ఆప్యాయంగా మాట్లాడారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరపండి: మంత్రి పొన్నం ప్రభాకర్

తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 7 :నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ,ఎస్సీ , ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ,అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఘనంగా జన్మదిన వేడుకలు జరపాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దశాబ్ద కాలం తరువాత విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడానికి 40 శాతం మెస్ చార్జీలు పెంచడం తో పాటు సంక్షేమ హాస్టల్ లలో ,1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదు పాయాలు ప్రభుత్వం అందించడం జరిగింది రాష్ట్రం లో 2 లక్షల రైతు రుణమాఫీ చేయడంతో పాటు ,సన్న వడ్లు 500 బొనస్ తో వడ్ల కొనుగోలు చేస్తున్నారు భారత దేశంలోనే తెలంగాణని వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందడానికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నాడు.



# నేడు యాదాద్రికి సీఎం రేవంత్

- పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు
- యాదాద్రి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష
- వలిగొండ వద్ద మూసీపునరుజ్జీవ యాత్ర ప్రారంభం

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 7 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజును శుక్రవారం జరుపు కోనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు ఆయన తన కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. ఉదయం 8:45 గంటలకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు యాదాద్రి అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం మూసి పునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు. మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించనున్నారు. అనంతరం మూసి పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.



# 11 నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

(మొదటి పేజీ తరువాయి)

కావాలన్నారు. సంస్థాగత ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధం అవుతుంది.. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. నేటితో మెంబర్ షిప్ డ్రైవ్ చివరి దశకు చేరుకుంది. బూత్ , మండల, జిల్లా కమిటీ ల ఎన్నికలపై మార్గనిర్దేశర నిర్వహించేందుకు సిద్ధమైంది బీజేపీ. బూత్ కమిటీ ఎన్నికల షెడ్యూల్ పై చర్చ నిర్వహిస్తున్నారు ఈ నెల 15 నుండి 25 వరకు బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర , జిల్లా రిటర్నింగ్ అధికారుల నియామకం జరిగిన విషయం తెలిసిందే. తెలంగాణలో బీజేపీ సభ్యత్వం సుమారు 31 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అన్నారు. రెగ్యులర్‌గా సంస్థాగత ఎన్నికల నిర్వహించుకుంటున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. తెలంగాణ లో సుమారు 35 లక్షలు చేరుకుందని అన్నారు. ఈ నెల 15 వరకు సభ్యత్వ సేకరణ కొనసాగుతుందన్నారు. వివిధ స్థాయిల్లో బీజేపీ కమిటీల్లో 30శాతం కొత్త వారికి అవకాశం ఇచ్చారని తెలిపారు. బూత్ నుండి జాతీయ స్థాయి వరకు సమర్థులైన వారితో కమిటీ వేసినట్లు వెల్లడించారు. బీజేపీలో కొత్త వారిని చేర్పించాలని, భాగస్వామ్యులను చేయాల న్నారు. ఇతర పార్టీల్లో ఏమీ జరుగుతుంది తెలుసు. కుటుంబాల ఆధారంగా నడిచే పార్టీ లు అవి. ఆ పార్టీ లకి తరవాత ప్రెసిడెంట్ అవుతారో ముందే చెప్పొచ్చని తెలిపారు. బీజేపీ మాత్రం ప్రజాస్వామ్యంగా ముందుకు వెళ్తుంది? ఎవరైనా పార్టీ లో అధ్యక్షులు కావొచ్చన్నారు. ఇకపోతే తెలంగాణ పరిస్థితి పెనం నుండి పొయ్యి లో పడ్డట్టు అయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుంది. ఒక కొత్త పెన్షన్ ఇవ్వలేదని మండిపడ్డారు. అప్పులు మాత్రం విపరీతంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేయాలని కిషన్ రెడ్డి తెలిపారు. ఒక వైపు సంస్థాగత అంశాల పై దృష్టి పెడుతూనే.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల న్నారు. ప్రజలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు కి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లు, మధ్య దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేసినట్టు మహారాష్ట్రలో దుర్మార్గంగా ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు

## జైలుకు వెళ్లడానికి నేను సిద్ధమే....

(మొదటి పేజీ తరువాయి)

వదిలిపెట్టం. అప్పుడప్పుడు నువ్వు గోకినట్టు చేస్తే మేం కూడా వివరణ ఇస్తాం ఎందుకంటే ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఇన్ని చెప్పినా కూడా కేసు పెడుతాం అంటే నీ ఇష్టమున్న కేసు పెట్టుకో అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కేటీఆర్ టార్గెట్ అని పేపర్లలో రాస్తున్నారు. ఆరు గ్యారెంటీల అమలు, వడ్ల కొనుగోలు, రైతుబంధు, దళితబంధు, స్కూటీలు ఇచ్చుడు, తులం బంగారం ఇచ్చుడు, గురుకులాలు బాగు చేసే విషయంలో టార్గెట్ ఉండాలి.. టార్గెట్ కేటీఆర్ కాదు. వేస్తే వేసుకో.. నాకేం ఫరక్ పడేది లేదు. ఓ రెండు, మూడు నెలలు జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతా అంటే నాకేం అభ్యంతరం లేదు. మంచిగా పోతా.. యోగా గిగా చేసుకోని ట్రిమ్‌గా వస్తా.. పాదయాత్ర ఎక్కుతా. నేను భయపడేటోని కాదు. ఈ ఉడుత ఊపులకు భయపడను. గాసిస్ప్ పక్కకు పెట్టి.. గవర్నమెంట్ మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. ఇకపోతే మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదకు ఏసీబీని పంపే దమ్ముందా..? అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. నీవు మొగోనివే అయితే మెగా కృష్ణారెడ్డి కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నన్ను ఏసీబీ విచారిస్తుందట.. ఏసీబీ ఫుల్ ఫామ్ తెలుసా రేవంత్ రెడ్డికి.. తెలుసనుకో.. బ్యాగులతో తిరిగినోడికి ఎందుకు తెల్వదు. ఏసీబీ అంటే యాంటీ కరప్షన్ బ్యూరో. ఏసీబీని కరప్షన్‌కు వ్యతిరేకంగా వాడాలి. ఇందులో కరప్షన్ ఏదుంది.. కాకరకాయ ఏదుంది. నేను అడుగుతున్నా చెప్పు. ఫార్ములా–ఈ రేస్ హైదరాబాద్‌లో ఉండాలని చెప్పి హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు పంపిన మాట వాస్తవం. దాంట్ల నేను ఏమైనా దాచుకుంటినా..? నాకు ఏమైనా వచ్చాయ..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ రేస్ రద్దుతో హైదరాబాద్‌కు నష్టం కలిగించినా రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలి. హైదరాబాద్ ఇమేజ్ దెబ్బ తీశావు. రేవంత్ రెడ్డిది తెలివితక్కువ నిర్ణయం. ఆగస్టు 25న నరికిందు రేవంత్ రెడ్డి.. 2036 ఒలింపిక్స్‌ను ఇక్కడికి తెస్తడట. ఎంత ఖర్చు అయితదో తెలుసా ఈ సీఎంకు. 2016 ఒలింపిక్స్‌కు రియోలో లక్షా 8 వేల కోట్లు, 2020లో టోక్యోలో 2.9 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఈ ఖర్చు మన బడ్జెట్ అంత. ఈ మొగోడు ఒలింపిక్స్ హైదరాబాద్‌లో పెడుతాడట. 50 కోట్లకే ఒర్రుతుండు. నీ ముఖానికి అయితదా..? అంతర్జాతీయ ప్రమాణాతో ఈవెంట్ నిర్వహించడం తెలుసా..? అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. చేతనైతే మెగా ఇంజినీరింగ్ మీద పెట్టు కేసు. సుంకిశాలలో గోడ కూలిపోయింది 80 కోట్లు నష్టం వచ్చింది. దమ్ముంటే బ్లాక్ లిస్ట్‌లో పెట్టి మెగా కృష్ణారెడ్డి ఇంటి మీదికి ఏసీబీని పంపు.. ఈస్టిండియా కంపెనీ అన్నావు కదా..? నీవు మొగోనివి అయితే పంపు.. ఏసీబీ కేసు పెట్టు. అవసరమైతే 50 లక్షలతో దొరికిన బ్యాగ్‌మెన్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. ఇవాళ రేస్ రద్దు చేయడం కారణంగా జరిగిన నష్టానికి రేవంత్ మీద ఏసీబీ కేసు పెట్టాలి. మేం బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేశాం. మీరు బ్యాడ్ ఇమేజ్ క్రియేట్ చేస్తున్నాం. హైడ్రా పేరుతో విశ్వనగరం విజన్‌ను దెబ్బతీస్తున్నావ్ అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రోల్ మోడల్ చేస్తా

- మంత్రి పొన్నం ప్రభాకర్

తొలి అక్షరం/హుస్నాబాద్,నవంబర్ 7 :హుస్నాబాద్ నియోజకవర్గంలో హుస్నాబాద్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. వీరితోపాటు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని 20 మున్సిపల్ వార్డుల్లో 50 లక్షల చొప్పున ప్రతి వార్డులలో పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈరోజు 3,4,5,10 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలిపారు. హుస్నాబాద్ లో రీడింగ్ రూమ్స్ పేరుతో అన్ని కులాలకు 45 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. బుడగ జంగాలకు కూడా ఇందిరమ్మ పేరు మీద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బుడగ జంగాల కాలనీ వద్ద ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఆ చౌరస్తా ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. బుడగ జంగాల కాలని కి అవసరమైన రోడ్లు నిర్మిస్తామని అందుకు సంబంధించిన వాటి వివరాలు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో గాంధీ , అంబేద్కర్ ,నాగరం , కరీంనగర్ చౌరస్తా ల అభివృద్ధికి 50 లక్షల చొప్పున కేటాయించుకున్నామన్నారు. ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు టెండర్ ఐపోయి సిద్ధంగా ఉందనీ హుస్నాబాద్ లో పూర్తైన భవనాలు ఏసిపి, ఆర్డీవో , మార్కెట్ , లైబ్రరీ , మున్సిపాలిటీ, కరీంనగర్ 4 లైన్ల రహదారి మొదటి దశకు 75 కోట్లకు కేటాయించడం జరిగిందనీ,150 పడకల ఆసుపత్రి , సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం అభివృద్ధి , మహాసముద్రం గండి అభివృద్ధి , ఆర్టీవో ఆఫీస్ స్థలం సేకరించడం జరిగింది.. స్టేడియం పనులు ఇలా అన్నిటికీ ఒకేసారి ప్రారంభించుకోవడానికి ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రి ని తీసుకొచ్చి ఫౌండేషన్ వేయాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్‌లో వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి రాకుండా డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు.హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. వరి ధాన్యం కొను గోలు ,పత్తి మార్కెట్ కేంద్రాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి ఇండస్ట్రియల్ అధికారులతో తో కలిసి చౌటపల్లి వద్ద స్థల పరిశీలన చేశామని దాని వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి అందరి సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది . అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఏదైనా సలహాలు సూచనలు చేయవచ్చని పేర్కొన్నారు.హుస్నాబాద్ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు.తెలంగాణ ఒక రోల్ మోడల్ గా దేశానికి దిక్సూచి లాగ కుల గణన సర్వే జరుగుతుందనీ ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ సర్వే ఎక్స్ రే మాదిరి సమాజం లో ఉన్న రుగ్మతలు తేడాలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి ఇంటికి స్టిక్కరింగ్ వేశారు. సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే కి ప్రజలంతా సహకరించాలని కోరారు.తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 10 లక్షల ఆరోగ్య శ్రీ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ఇస్తున్నామని ఎవరికైనా రాకపోతే అధికారులను సంప్రదించాలన్నారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు.వ్యవసాయానికి సంబంధించి 2 లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తైందనీ. 2 లక్షల పైన ఉన్న వారికి కుటుంబ నిర్ధారణ పూర్తైంది పైన డబ్బులు చెల్లిస్తే మిగిలినవి మాఫీ అవుతాయి త్వరలోనే దానికి సంబంధించిన విధి విధానాలు వస్తాయన్నారు. హుస్నాబాద్ పట్టణంలో 2006 లో 8 రేషన్ షాపులు ఉంటే 2024 లో కూడా 8 ఉండడం దురదృష్టకరమన్నారు.ఎంత జనాభా కి ఎన్ని రేషన్ షాపులు ఉండాలని వివరాలు సేకరించాలనీ అధికారులను ఆదేశించారు.హుస్నాబాద్ పట్టణంలో కొత్త రేషన్ షాపులు తీసుకొచ్చి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ మంచి సంకల్పంతో హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు, మున్సిపల్ కార్యాలయం, లైబ్రరీ బిల్డింగ్, పలు అభివృద్ధి పనులను హుస్నాబాద్ ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలని మంత్రి కృషి చేస్తున్నారు . తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో పగడ్బందీగా చేపట్టా మనీ తెలిపారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే ఎన్యూమారేటర్ అధికారులకు వివరాలు పూర్తిగా అందించాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 36 వేల ఇండ్లు ఉన్నాయనీ గ్రామలు, పట్టణా లలో సర్వే కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించామనీ, నవంబర్ చివరి వరకు సర్వే పూర్తి చేస్తామని తెలిపినారు.



## తెలంగాణలో పలువురు డీఎస్పీల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఇక కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా ఉన్న బీ.రామానుజంను కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌ఫర్ చేశారు. కాగజ్‌నగర్ ఎస్‌డీపీవోగా ఉన్న ఏ.కరుణాకర్‌ను అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు.అసిఫాబాద్ ఎస్‌డీపీవోగా ఉన్న పీ.సదయ్యను బదిలీపై హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని డీజీపీ కోరారు. ప్రస్తుతం వనపర్తి డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న కే.క్రిష్ణ కిశోర్‌ను తొర్రూర్ (మహబుబాబాద్) ఎస్‌డీపీవోగా బదిలీ చేశారు. ఇక తొర్రూర్ ఎస్‌డీపీవోగా ఉన్న వీ సురేశ్‌ను హైదరాబాద్‌లోని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. నిర్మల్ డీఎస్పీ, డీసీఆర్‌బీగా ఉన్న పీ.రవీందర్ రెడ్డిని ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా బదిలీ చేశారు. ఖమ్మం ఏసీపీ, సీసీఆర్‌బీగా ఉన్న డీ.ప్రసన్న కుమార్‌ను మెదక్ ఎస్‌డీపీవోగా ట్రాన్స్‌పర్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు డీజీపీ ఉత్వర్వులు జారీ చేశారు. కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో తక్షణమే రిపోర్ట్ చేయాలని స్పష్టం చేశారు.

## గాయ్...గాయ్ గత్తర చేస్తున్న రేవంత్

- ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శలు

తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 7 : సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న వాస్తు మార్పులపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రీన్ టెక్నాలజీ, ఫైర్ సేఫ్టీ నార్మ్స్ తో దేశానికే తలమానికమైన కొత్త సెక్రటేరియట్ నిర్మిస్తే వాస్తు పిచ్చని నాడు రేవంత్ రెడ్డి గాయ్ గాయ్ గత్తర గత్తర చేసిండు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా సెక్రటేరియట్‌కు పూటకో మార్పు చేస్తున్నాడని ఎద్దేవా చేశాడు. వాస్తు దోషం ఉందని ఒక్క గేట్ మార్పు చేయటానికి రూ.4 కోట్లు ఖర్చు పెడుతున్నారని ఇది కదా అసలు సిసలైన కాంగ్రెస్ మార్కు మార్పు అని ఎక్స్ వేదికగా స్పందించారు. ఇకనైనా పాలనపై దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే పనులు చేపట్టాలని హితవు పలికారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కొండబత్తిని జగదీశ్వర్



**తొలి అక్షరం/నర్సింహులపేట, నవంబర్07:** తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన కొండబత్తిని జగదీశ్వర్ ఎంపికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న గురువారం తెలిపారు.గత కొంత కాలంగా సంఘం అభ్యున్నతికి కృషి చేస్తూ పద్మశాలీల హక్కుల, సాధనకు కృషి చేస్తున్న ఆయనకు తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించిందని అన్నారు. కొండబత్తిని జగదీశ్వర్ మాట్లాడుతూ ఆయన ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్ కుమార్,జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామక్రిష్ణ,కోశాధికారి పెండెం రమేష్ లతో పాటు మహబూబాబాద్ జిల్లా పద్మశాలి ప్రతినిధులకు, కులస్తులకు ప్రత్యేక కృత్ఙతలు తెలిపారు.ఇకపై రాష్ట్ర స్థాయిలో పద్మశాలి సంఘం అభ్యున్నతికి కృషి చేస్తాననీ తెలిపారు.

## ఏడుపాయల వన దుర్గ భవానీ మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే



**తోలి అక్షరం/పాపన్నపేట, నవంబర్ 7:**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గురువారం ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఏడుపాయలకు చేరుకోగానే ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు.ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన పేరు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్ అప్ప, గౌస్ ,నరేందర్ గౌడ్, పార్శ నర్సింలు, ఇంద్రసేనారెడ్డి భరత్ గౌడ్, మొశెట్టి కిష్టయ్య, నాని, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సాయి రెడ్డి పల్లి గ్రామానికీ చెందిన బాణోతు మంజుల – విజయ్ నాయక్ గల పుత్రిక శ్రావణి – జోహార్ ల వివాహాది శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నెక్కొండ బి, ఆర్, ఎస్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ లు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పొడిచన్‌పల్లి విద్యార్థులు

**తోలి అక్షరం/పాపన్నపేట, నవంబర్ 07:** సంగారెడ్డి జిల్లా లో జరిగినటువంటి ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 17 బాలికల విభాగంలో మెదక్ తరఫున పాల్గొని నవ్య శ్రీ ఖమ్మం లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయ్యింది . సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మినీ స్టేడియంలో జరిగినటువంటి మెదక్ ఉమ్మడి జిల్లా స్థాయి సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిద్దిపేట జిల్లాలో జరుగబోయే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జీ. వంశీ మరియు ఎం అక్షయ లు ఎంపిక య్యారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి గారు తెలియజేశారు . పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఎన్నికైనందుకు విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు మహిపాల్ను ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించారు



# దుర్మార్గ మోడీ పాలనను పారదోరాలి

● 6 గ్యారంటీలను అమలు చేయాలి: పట్టణ మహాసభలో జూలకంటి




**తొలి అక్షరం/మిర్యాలగూడ,నవంబర్ 7:** ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ పాలనకు ప్రజలు రాజకీయకంగా చేతన్య వంతులై బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో వేముల రామిరెడ్డి నగర్, ఎండి మహమూద్ ప్రాంగణంలో పట్టణ 13 వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్ వారికి అప్ప చెపుతూ మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్, ఆదాని అంబానీ, సర్కారు నడుస్తున్నదన్నారు. లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై అప్పులుగా ఉంచారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రపంచ ప్రజలందరూ కమ్యూనిస్టు పాలనకు మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా ఇటీవల కొన్ని దేశంలో జరిగిన ఎన్నికల్లో రుజువు అయిందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అణిచివేసే దమ్ము, ధైర్యం కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలలో లోపాలను అరికట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మోసి ప్రక్షాళన పేరిట పేదల ఇళ్లను తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ తప్పులను తప్పిపుచ్చుకునేందుకు రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తలగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కార కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. గ్రామ వార్డు స్థాయిలో పార్టీ బలోపేత%శీ% కు పాటుపడాలన్నారు. లోపాలను అధిగమించి పార్టీ నిర్మాణాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలన్నారు. సీనియర్ నాయకులు భవాండ్ల పాండు, అరుణ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు విరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి,బంనకంటిద్రోణచారి,ఆయూబ్, ఎండి అంజాద్ తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, వరలక్ష్మి, సీతారాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో మండలానికి 2500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి: బిఎస్‌పి డిమాండ్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 7:** పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలానికి 2500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి కేటాయించాలని బీఎస్పీ జిల్లా నాయకులు వెన్నె బోయిన రమేష్ పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు డిమాండ్ చేశారు గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం కూసుమంచి మండలం లోని క్యాంపు కార్యాలయం లో గౌరవనీయులు రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మండల అధికారు ల తో మరియు మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్త ల తో జరిగిన సమావేశం చెప్పిన అంశాలు ఎంత పెద్ద నాయకుడైనా మన స్పర్ధలు పక్కన పెట్టి నిస్వార్థంగా నిరుపేదలకు ఇందిరమ్మ గృహాల నిర్మాణ లబ్ధిదారుల ఎంపికలో పార్టీలకు కులాలకు అతీతంగా కేటాయించాలి అన్న వారి మాటలను స్వాగతిస్తూ వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం లో లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఆకాంక్షించారు, ఈ మాటలు కూడా వాస్తవ రూపంలో.ఫిల్డ్ లో జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని,అలాగే మంత్రిగారు చెప్పినట్లుగా 3500 ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి కాకుండా ,మండలానికి 2500 చొప్పున నియోజకవర్గానికి మొత్తం పదివేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, అలాగే ప్రభుత్వం ఏదైతే నిర్ణయించిందో ఇళ్ల నిర్మాణానికి ఇస్తానన్న అమౌంట్ ఐదు లక్షలు కాకుండా ఇప్పుడున్న రేట్లకు అనుకూలంగా ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు పెంచే ఆలోచన చేయాలన డిమాండ్ చేశారు. అలాగే మంత్రి ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన లబ్ధిదారులను ఎంపిక చేసి, ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి అని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ట్రెసరరీ ఎన్నబోయిన రమేష్ యాదవ్ గారు,పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వర రావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే గారు , నల్లగట్టు శంకర్,పల్లెల రాజేంద్ర ప్రసాద్, మట్టే బాలరాజు, పోలే పొంగు శ్రీకాంత్, పోలే పొంగు నాగరాజు, కొమ్ము కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం

● ఇందరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్లు మంజూరు ● సీఎం రేవంత్ రెడ్డి పాలన అమోఘం ● ప్రభుత్వ పథకాలు అమలు పట్ల కాంగ్రెస్ నాయకులు షేక్ దావూద్ హర్షం



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం నవంబర్ 7:** కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని మండల కాంగ్రెస్ నాయకులు షేక్ దావూద్ డాన్ హర్షం వ్యక్తం చేశారు, గురువారం విలేకరులతో మాట్లాడుతూ , రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన అమోఘమని, ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, ఎప్పుడైనా పేదలకు కాలనీ ఇండ్లు, స్థలాలతో కూడిన ఇండ్లు వస్తున్నాయంటే అది భారతదేశంలో స్వతంత్రం వచ్చిన దగ్గర నుండి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే 6 గ్యారంటీలు అమలు చేయడం పట్ల షేక్ దావూద్ సిఎం రేవంత్ రెడ్డికి, ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, తిరుమలాయపాలెం మండలంలో గల కాంగ్రెస్ నాయకులందరూ ఐక్యంగా పనిచేసి ,రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో 100కు 100% ఏకగ్రీవం అయ్యేవిధంగా కృషి చేయాలని, అందరిని కలుపుకొని పోవాలని, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు షేక్ దావూద్ డాన్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్‌ని సన్మానించిన నర్సింహులపేట, దంతాలపల్లి పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్




**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 07:** దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు బట్టు నాయక్ తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా నియమితులై పదవి స్వీకరించిన సందర్భంగా శాలువాతో సన్మానించిన నరసింహులపేట, దంతాలపల్లి ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, మరిపెడ మాజీ సర్పంచ్ రామ్ లాల్, జిల్లా నాయకులు మెంచు అశోక్,దంతాలపల్లి మండల యువజన నాయకులు అనపర్తి వీరన్న, మండల నాయకులు సయ్యద్ బాలేషా.నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి మండలంలో పాఠశాల స్థాయి “చెకుముకి” పరీక్ష విజయవంతం

● పరీక్ష ప్రారంభించిన ఇనుగుర్తి ఎంఈవో రూపారాణి ● ఇనుగుర్తి, కోమటిపల్లి, చిన్నముప్పారం, గురుకుల పాఠశాలల్లో పరీక్ష వ్రాసిన విద్యార్థులు ● ఈనెల 21న జరగనున్న మండల స్థాయి పరీక్ష



**తొలి అక్షరం/ఇనుగుర్తి, నవంబర్ 7:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ సంబరాలు–2024 లో భాగంగి పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను ఇనుగుర్తి మండలంలోని పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో జనవిజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు ఎంఈవో జె. రూపారాణి ముఖ్య అతిథిగా హాజరై పరీక్షపత్రాలను ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. సైన్స్ పరిజ్ఞానం పెంపొందించేందుకు జేవీవీ వారు చేస్తున్న కృషిని అభినందనలు తెలిపారు. అనంతరం జేవీవీ ప్రతినిధులు మండల పరిధిలోని కోమటిపల్లి, చిన్నముప్పారం ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇనుగుర్తి ఎస్సీ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి సందర్శించి పరీక్ష సరళిని పరిశీలించారు. ప్రతీ స్కూల్ నుండి 8, 9, 10వ తరగతుల నుండి ముగ్గురి చొప్పున ఎంపిక చేసి ఈనెల 21వ తేదీన జరగనున్న మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ఇనుగుర్తి మండల అధ్యక్షుడు దార్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి పొన్నం కవిత, గౌరవ అధ్యక్షులు చిన్నాల కట్టయ్య, గంజి వీరేటందర్ రెడ్డి, చెకుముకి కన్వీనర్ వెనగండ్ల చంద్రమోహన్, ఉపాధ్యక్షులు ఆది చందు, మల్లం అజయ్, అమ్మ యాకయ్య, ఎం. ప్రవీణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు జి. జయశ్రీ, శ్రీనివాస్, రవీందర్, ఇనుగుర్తి గ్రామ ప్రముఖులు తాటిపాముల మృత్యుంజయ్, సమతా కన్వీనర్ సామల స్వప్న, జి. రవీందర్, అన్ని పాఠశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముగిసిన పాఠశాల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు




**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకే తెలంగాణ సమగ్ర శిక్ష సహకారంతో జన విజ్ఞాన వేదిక (జెవివి )ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు–2024 నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్, మండల కన్వీనర్ పాక శ్రీనివాస్ తెలిపారు. నెక్కొండ మండలంలో చెకుముకి సైన్స్ సంబురాలలో భాగంగా గురువారం మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, ఆశ్రమ పాఠశాలలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని తొమ్మిది జిల్లా పరిషత్, ఐదు ప్రైవేటు మూడు రెసిడెన్షియల్ (టి ఎస్ ఆర్ ఎస్ ,టి ఎస్ ఎం ఎస్ ,కేజీబీవీ) పాఠశాలల్లో 8 9 10 వ తరగతి చదువుతున్న ఆంగ్ల మాధ్యమ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. పాఠశాల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహణకు 1200 ప్రశ్న పత్రాలు జెవివి నుండి పంపిణీ చేసినట్లు తెలిపారు. 8 9 10 తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులతో ఒక్కో పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులతో కూడిన బృందం ఈనెల 21న మండల స్థాయిలో జరిగే పోటీలకు అర్హులని తెలిపారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని అభిరుచిని పెంచేందుకు, శాస్త్రీయ వైఖరులను పెంపొందించేందుకు సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని, ఈ పోటీలలో విద్యార్థులు మండల స్థాయిలో పాల్గొని జిల్లాకు అర్హత సాధించేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ టీచర్లు దృష్టి సారించాలని కోరారు.అప్పలరావుపేటలో.... నెక్కొండ మండలం అప్పల రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చెకుముకి సైన్సు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. 8,9,10 తరగతిలకి చెందిన 26 మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గీత,యాకయ్య,భూలక్ష్మి వెంకట్రాజం, దయాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజల అభివృద్ధి వైపే నిరంతరం ఆలోచన చేస్తుంది

- 6 గ్యారంటీలను కచ్చితంగా అమలుచేస్తాం
- గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజలను మోసం చేసింది
- ఒకటి రెండు నెలలోపు రైతులకు పూర్తి రుణమాఫీ
- ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- తొర్రూర్ మార్కెట్లో నూతనంగా కొలువుదీరిన పాలకవర్గం







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),నవంబర్7:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్,మహబూబాబాద్ శాసనసభ సభ్యులు మురళి నాయక్,సిరిసిల్ల రాజయ్య లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రజల అభివృద్ధి వైపే నిరంతరం ఆలోచన చేస్తుందని అన్నారు.ప్రజలు ఎవరు భయానికి గురి కావద్దని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఎవరు కూడా నిరాశ నిస్రులకు లోను కావద్దని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం సుమారుగా రూ.7251 కోట్లకు పైచిలుకు అప్పులు చేసిందని అన్నారు.అప్పులకు వడ్డీలు కడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు ఒక్కొక్కటిగా అమలు చేయడానికి రంగం సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించామని,రైతులకు రెండు లక్షల రుణమాఫీని అమలు చేసిందని అన్నారు.పూర్తి రుణమాఫీని ఇంకా ఒకటి రెండు నెలలోపు పూర్తి చేయడమే కాకుండా మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజలను మోసం చేసిందని వారు ఎద్దేవా చేశారు.అలాంటి వారికి ప్రజలే మంచి గుణపాటాన్ని నేర్పించారని,ఎవరు చేసిన తప్పులకు వారే బాధ్యులవుతారని అన్నారు.రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్ లను ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తుందని అన్నారు.ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇండ్ల ను ఇస్తుందని అన్నారు.ఈ ఇండ్లను మొదటగా నిరుపేదలైన వారికి ఇస్తుందని అన్నారు. గత ప్రభుత్వం కనీసం పేదవారికి రేషన్ కార్డు ఇవ్వాలనే ఆలోచన మర్చిపోయారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి ఆ తరువాత ప్రతి ఒక్క ఇంటికి స్మార్ట్ కార్డ్ రూపంలో ఉన్న రేషన్ కార్డు అందజేస్తామని అన్నారు. ఈ రేషన్ కార్డులో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బట్టు నాయక్,పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశశిని రెడ్డి,వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య,డోర్నకల్ శాసనసభ సభ్యులు రామచంద్రనాయక్,మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య,మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే మురళి నాయక్,అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కొత్త రెవెన్యూ చట్టం...అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

- బిఆర్ఎస్ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటికొస్తునాయి
- డిసెంబర్ లోపే మిగతా 13 వేల కోట్లు రుణమాఫీ చేస్తాం
- నేను కేసీఆర్ కాళ్లే పట్టుకున్నా
- మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్7:** త్వరలో కొత్త రెవెన్యూ చట్టం తీసుకువస్తాం అని అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుందనీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తొర్రూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.తొర్రూర్ మార్కెట్ కమిటీకి ప్రభుత్వం తరుపున అభినందనలు. 11 నెలల ఇందిరమ్మ ప్రభుత్వంలో బిఆర్ఎస్ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటికొస్తునాయనీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన రోజు తెలంగాణ ప్రజల నెత్తురును బీఆర్ఎస్ దోచుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వం,ఎంపీలు,ఎమ్మెల్యేలు ప్రజల కోసం కష్టపడుతున్నారు. రైతులకు 24 శాతం నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు.నన్ను పార్టీలో చేర్చుకున్నప్పుడు నా తండ్రి లాగా భావించి నువ్వు పక్కనుండగానే కేసిఆర్ కాళ్లు వేలాదిమంది సమక్షంలో పట్టుకున్న అంతే తప్ప ఏ అంబానీ కాళ్లో,ఇంకెవరి కాళ్ళో నాలుగు గోడల మధ్య పట్టుకోవాల్సిన అవసరం ఇప్పుడు గాని, భవిష్యత్తులో గాని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఉండదు. తండ్రిలాభావించి కాళ్లు పట్టుకుంటే నువ్వు, నీతండ్రి,మీ కుటుంబం తడిగుడ్డతో నన్ను నా..వెంట ఉన్న లక్షలాదిమంది ప్రజల గొంతుకోయాలని ప్రయత్నిస్తే గడిచిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు మీకు ఎలాంటి గుణపాఠం నేర్పారో తెలుసు కదా.గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు ఎందుకు తడుముకుంటావు నువ్వు చేసిన తప్పులేంటో నీకు తెలుసు,పడబోయే శిక్షలు ఏంటో కూడా నీకు తెలుసు బావ-బామ్మర్దులు నిత్యం ఇందిరమ్మ ప్రభుత్వం మీద గుడ్డకలిచి మీద వేస్తున్నారు.తల తాకట్టు పెట్టి అయిన డిసెంబర్ లోపే మిగతా 13 వేల కోట్లు రుణమాఫీ చేస్తాం.రుణ మాఫీ అయ్యాక నీ తల ఏ టైర్ కింద పెడుతావో ఆలోచించుకో తప్పకుండా రైతు భరోసాను ఇందిరమ్మ ప్రభుత్వం ఇస్తుంది. ప్రభుత్వ భూములను నీతొత్తులకు రాసి రైతు బంధు తిన్నారు. ఈ పంట నుండి రైతులకు సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే స్మాట్ కార్డే అన్ని పథకాలకు పని చేస్తుంది.బిఆర్ఎస్ ఉపఎన్నికలు జరిగే ప్రాంతాల్లో మాత్రమే రేషన్ కార్డు ఇచ్చింది. ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు, తొత్తులు కబ్జా చేశారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న భూములను బిఆర్ఎస్ నాయకులు దోచుకున్నారన్నారు.బిఆర్ఎస్ అరచాకలతో భూ వ్యవస్థను అస్తవ్యస్థం చేశారు.త్వరలో కొత్త రెవెన్యూ చట్టం తీసుకువస్తాం అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది.ఈనెల ఆఖరు లోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పెద్ద గుండె పెద్ద మనస్సు గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తాం.బిఆర్ఎస్ నాయకులు లాగా బకాసురులను ఎంపిక చెయ్యం. మాజీ మంత్రి ఎర్రబెల్లి కక్కుతున్న విషం ప్రజలు గమనిస్తున్నారు.తప్పు చేస్తే పేద వాడిని ఇబ్బంది పెడితే కాపలాలాగా ఇందిరమ్మ ప్రభుత్వం ఉంటుందని హెచ్చరించారు.శ్రీనివాస్ రెడ్డి హోమ్ మంత్రా? అలా ఎందుకు మాట్లాడుతున్నాడని అంటున్నారు.శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ మంత్రి మంత్రిగా నేను ఏ శాఖ గురించి అయిన మాట్లాడవచ్చు ఎర్రబెల్లి దయాకర్ ఎందుకు అంతా ఉలిక్కి పడుతున్నావు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటే నేను వ్యక్తిగతంగా కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది.బిఆర్ఎస్ అధికార మదంతో కండ్లు నేతికెక్కి కనీసం మనుషులుగా చూడలేదు. పాదయాత్ర చేస్తావా? మోకాళ్ళ యాత్ర చేస్తావా? నువ్వు నిర్ణయం తీసుకో కేటీఆర్. ప్రతి గ్రామానికి వెళ్ళినప్పుడు ఒకటో,రెండో కోట్లు ఇచ్చి మీ పాపాన్ని శుద్ధి చేసుకొండి.ఈ పార్టీ నేతలను ఆ పార్టీ నేతలను అరెస్టు చేస్తారని నేనెప్పుడూ చెప్పలేదు. మీరు ఎందుకు అంతా ఉలిక్కి పడుతున్నారు.శ్రీనివాస్ రెడ్డి అంబానీ కాళ్ళు మొక్కడని ప్రచారం చేస్తున్నారు.శ్రీనివాస్ రెడ్డి ఎవరు కాళ్ళు పట్టుకోడు.. ఒకే ఒకసారి కేసీఆర్ కాళ్ళు పట్టుకున్నా. నాయనాతో సమానంగా కేసీఆర్ కాళు పట్టుకున్నా కానీ నా గొంతుతో పాటు నమ్ముకున్న వాళ్ళ గొంతు కోసారన్నారు.నాకు చట్టం తెలుసు ఎప్పుడూ, ఎక్కడ ఏమీ జరగాలో అది జరుగుతుంది. వరంగల్ జిల్లాను రెండో రాజధానిగా తప్పకుండా చేసి తీరుతాం. మామునూరు ఎయిర్పోర్టులో విమానాలు దించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వరంగల్ నగరం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన భాధ్యత, మొక్కలు నాటి పర్యావరణం కాపాడుదాం: ఎమ్మార్వో ఇప్ప నరేందర్

**తొలి అక్షరం/కరీంనగర్, నవంబర్ 07:** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నేరువరం మండల తాసిల్దార్ ఇప్ప నరేందర్ పాల్గొని తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు.వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లితండ్రుల పేర్ల మీద మరియు వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షణగా చూసుకుంటే చెట్లు మొక్కలు పర్యావరణ నుంచి మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్, బాబు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మొక్కలు నాటిన ఎమ్మార్వో ఇప్ప నరేందర్కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నేరువరం మండల తాసిల్దార్ ఇప్ప నరేందర్ పాల్గొని తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లితండ్రుల పేర్ల మీద మరియు వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షణగా చూసుకుంటే చెట్లు మొక్కలు పర్యావరణ నుంచి మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్, బాబు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" ముఖ్యఅతిథిగా గన్నేరువరం మండల తాసిల్దార్ ఇప్ప నరేందర్ పాల్గొని తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళ తల్లితండ్రుల పేర్ల మీద మరియు వాళ్లకు ఇష్టమైన వ్యక్తుల పేర్ల మీద మొక్కలు నాటి వాటిని సంరక్షణగా చూసుకుంటే చెట్లు మొక్కలు పర్యావరణ నుంచి మనల్ని కాపాడుతాయని అన్నారు. యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్, బాబు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాధనం అంటే అంత చులకనా....?

- కాంట్రాక్టర్ల జేబులు నింపుకోవడం కోసమే నాణ్యత లోపం....?
- గత ప్రభుత్వం ప్రజల లక్షల రూపాయలు దుర్వినియోగం
- కాంట్రాక్టర్ల పై చర్య తీసుకోలేనటువంటి పరిస్థితి.....?
- శిధిలావస్థలో స్మశాన వాటిక శాపం ఎవరికి...?



**తొలిఅక్షరం/పర్వతగిరి నవంబర్ 7:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో స్మశాన వాటికల పరిస్థితి దయనీయకంగా మారింది, గత ప్రభుత్వాలు దుర్వినియోగం చేసిన ప్రజాధనం అంతా ఇంత కాదు, అధికారులు కాంట్రాక్టర్ల పై చర్య తీసుకోలేనటువంటి పరిస్థితిలో ప్రజాధనాన్ని వృధాగా లక్షల రూపాయలను కొల్లగొట్టిన నిరుపయోగంగా మారిన స్మశానవాటికల పరిస్థితి. గత 10 సంవత్సరాలలో నిర్మించిన స్మశాన వాటికలను ఒక్కసారి కూడా ఉపయోగించే పరిస్థితిలో లేవు కేవలం మందుబాబులకు అడ్డాగా లక్షల రూపాయలతో నిర్మించినటువంటి దర్వాజాలు డోర్లు తుప్పు పట్టి దయానీయకంగా మారినటువంటి పరిస్థితి తెలంగాణ వ్యాప్తంగా అదే పరిస్థితి, అదేవిధంగా పర్వతగిరి మండలంలో ఉన్న వివిధ గ్రామాలలో చోటుచేసుకుంది. జమాల్ పురం గ్రామం మండలం పర్వతగిరి స్మశాన వాటిక పరిస్థితి ప్రజాధనం దుర్వినియోగం, ప్రజాధనాన్ని లక్షల రూపాయలను కేవలం అనామాతుగా నిర్మించినటువంటి దర్వాజాలు,గోడలకు బిగించిన తలుపులను చూస్తే ప్రజాధనం ఎంత వృధా అయిందో తెలుస్తుంది.నిర్మించిన కాంట్రాక్టర్లు వేల కోట్ల రూపాయలను దండుకున్నటువంటి పరిస్థితి గత ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితిలో వేల కోట్ల రూపాయల వైన్ షాపుల కాంట్రాక్టర్లను కొల్లగొట్టి ఖజానా ఖాళీ కావడంజరిగింది. దానితో ప్రస్తుతం ఉన్నటువంటి ప్రజా ప్రభుత్వ పరిపాలన నిర్మాణ క్రమంలో ఉన్న ఏ ఒక్క స్మశాన వాటిక,రోడ్లు సదుపాయాలు రుణాలు,బ్యాంకులు విధానాన్ని కూడా మార్చలేనటువంటి పరిస్థితిలో పాలన కొనసాగింది నిర్మాణంలో ఉండి నిర్మాణం పూర్తయినటువంటి స్మశాన వాటికల పైన ప్రతి ఒక్కదానిపైన ఖజానాలు ఎంత కొల్లకొట్టారో ప్రజాధనాన్ని ఎన్ని విధాలుగా వృధా చేశారో, దండుకున్నారో డబ్బులను తెలియజేయాల్సిందిగా ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన విధానంను కోరనైనది.ఎంక్వయిరీ నిర్వహిస్తే తప్ప ప్రజాధనం ఎంత మొత్తంలో వృధా అయ్యింది,కాంట్రాక్టర్లు ఎంత మొత్తంలో కొల్లగొట్టారు, అన్నది తెలుస్తుందని తక్షణమే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ప్రభుత్వంలోనైనా స్మశాన వాటిక లకు కొత్త వైభవం తేవాలని ప్రజలు కోరారు.

# టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన టిఎన్టియుసి..

- వంద రూపాయలతో సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా

**తొలిఅక్షరం/బెల్లంపల్లి,07:** బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ,అనుబంధ కార్మిక సంఘం. టిఎన్టియుసి కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మణి రామ్ సింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, తెలుగుదేశం, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత,ఉమ్మడి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు పరుగు పందెం ద్వారా 35 నుంచి 40 వేలమంది వరకు ఉద్యోగాలు పూర్తి చేసిన సింగరేణి సంస్థ,బి ఐ ఎఫ్ ఆర్ లోకి వెళ్ళినప్పుడు,1263 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం వద్ద నుండి అప్పుగా తెచ్చి, సింగరేణి సంస్థను కాపాడిన ఘనత టిడిపి ది అని తెలిపారు. సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి వ్యక్తికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ కల్పించడం జరుగుతుందని, అంతే కాకుండా ఆ కుటుంబానికి,అన్ని విధాలుగా టిడిపి పార్టీ అండదండలుగా ఉంటుందని, ఎవరికైనా సందేహాలు ఉంటే తన నెంబర్9533397509 కి కాల్ చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో,మాజీ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు ఎస్సీ ఎల్ యు వర్కింగ్ ప్రెసిడెంట్,పట్టణ అధ్యక్షులు పీక రాములు,నరసయ్య సత్యనారాయణ,తిరుపతి రాములు పోశం నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ వ్యవసాయ కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిలుస్తుంది

• ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),నవంబర్7:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ వ్యవసాయ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన హనుమండ్ల తిరుపతిరెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చైర్మన్ గా నియమితులైన హనుమాండ్ల తిరుపతి రెడ్డి చే ప్రమాణ స్వీకరణ చేయించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి లు అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్, వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరికా బలరాం నాయక్ రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.తొర్రూర్ పట్టణంలో నాయకులు కార్యకర్తలు ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన మంత్రులకు ఎమ్మెల్యేలకు ఆహ్వానం పలుకుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో కళాకారులు తెలంగాణ సాంస్కృతిక నృత్యాలతో స్థానికులు డప్పు వాయిద్యాలతో, మహిళలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహనమైన బోనాలతో మంగళహారతులు,కోలాట సాంస్కృతిక నృత్యాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి,నాయకులకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ....తొర్రూర్ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని, రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి,రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు.మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, దళారుల వ్యవస్థ లేకుండా చేస్తాను అని తెలిపారు.రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.రైతులు రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు.చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధువ సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది,తొర్రూర్ వ్యవసాయ కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైనదిగా తీర్చిదిద్దానన్నారు. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారాలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు తో పార్టీ ఉనికి కాపాడుకోవడం కోసమే చేస్తున్నారని,తన గెలుపుతోనే విధ్వంస పాలనకు చరమగీతం పాడానని,తనకు పాలకుర్తి ప్రజల మద్దతు, రాష్ట్ర నాయకుల మద్దతు ఉందని తెలిపారు.బీఆర్ఎస్ విధ్వస పాలనా నుండి రాష్ట్రం ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుధని తెలిపారు.ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,యూత్ నాయకులు,సోసల్ మీడియా మిత్రులు,రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దార్శనీకతకు నిదర్శనమే కులగణన సర్వే

• అన్ని వర్గాల,కులాల అభ్యున్నతే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్7:** భారతదేశం చరిత్రలో ఏ ప్రభుత్వం చేపట్టలేని నూతన విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిందని,ప్రజలందరు కులగ ణన సర్వే కు సహకరించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట 62వ డివిజన్ కాజిపేట చౌరస్తా లో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకాడేలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సామజిక,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక వార్డులలో ఏర్పాటు చేసిన సర్వే సిబ్బంది(ఎన్యూమరేటర్ల ) కలిసి నేరుగా ప్రజల ఇంటికి వెళ్లి సర్వే ప్రారంభ స్టికర్స్ అతికించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ... పశ్చిమ నియోజకవర్గం పరిధిలో మొత్తం సుమారు 72500(2011 లెక్కల ప్రకారం )కుటుంబాలకు 527మంది సర్వే అధికారులను ఏర్పాటు చేశామని, 31మంది సూపర్వైజర్ లను నియమించామని ప్రజలందరు అధికారులకు సహకరించాలని కోరారు. 6వ తేదీ నుంచి 9వ తేదివరకు తోలుత ఆధారలను నమోదు చేసుకుని, సమగ్ర సర్వే కార్యక్రమం చెపాడుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సర్వే రాష్ట్ర ప్రయోజనాలు,విద్య, ఉపాధి,రాబోవు ఎన్నికల్లో అన్ని వర్గాల నాయకులకు రాజకీయంగా సమూచిత స్థానం ఉంటుందని అన్నారు.ప్రతి ఇంటికి వచ్చిన అధికారికి కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో సమాచారం అందించాలని వెల్లడించారు.ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ప్రతి చెప్పిన విషయాన్నీ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, జక్కుల రవీందర్,సయ్యద్ విజయ శ్రీ రాజాలి,మాజీ కార్పొరేటర్లు శివశంకర్, మోహన్ రావు,గుంటి కుమార్,సుంచు అశోక్, అధికార ప్రతినిధి ఎండీ అంకుస్,డివిజన్ అధ్యక్షులు షేక్ అసర్,సంతోష్, సీనియర్ నాయకులు సిరిల్ లారెన్స్,దొంగల కుమార్ పిండి రమేష్,భైరబోయిన రమేష్,బొందాలు, సుదీర్,కనుకుంట్ల కృష్ణ,నన్నెబోయిన బాబురావు,శివ రాం,మాచర్ల జయాకర్,భరత్,ఓజ్జా కరుణాకర్,రాము మరియు అధికారులు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,అడిషనల్ కమిషనర్ జోన,తహసీల్దార్ భావ్ సింగ్,అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే లక్ష్యం

• ఇరిగేషన్, రెవెన్యూ, ఎగ్జిక్యూటివ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్7:** వచ్చే రబీసీజన్ లో చివరి ఆయకట్టు వరకు సాగు మీరు అందించడమే లక్ష్యమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. గురువారం జనగామ జిల్లా, ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని కాలువలు పూర్తయినంతవరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. అశ్వరావు పల్లి రిజర్వాయర్ మెయిన్ కెనాల్, స్టేషన్ ఘనపూర్ నుండి నవాబుపేట వెళ్లే మెయిన్ కెనాల్ వరకు, డిస్ట్రిబ్యూటరీస్ లో ఉన్న పూడికతీత పనులను, నవాబుపేట రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్టు పనులు, గండి రామారాం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, ప్యాకేజీ6 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రిజర్వాయర్ వద్ద జంగిల్ క్లియరెన్స్, పూడిక తీత పనులు, కాలు వల బలోపేతం, మరమ్మతు పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. డిసెంబర్ నెలలో అన్ని రిజర్వాయర్ల కింద ఉన్న చెరువులను నింపే కార్యక్రమం చేపట్టాలన్నారు. జనవరి మొదటి వారంలో అన్ని పంటలకు సాగునీరు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అంతేకాకుండా ఈ నెల చివరలోపు ధర్మసాగర్, ఆర్ఎస్ ఘనపూర్, అశ్వరావుపల్లి, నవాబుపేట గండిరామారం మొదలగు రిజర్వాయర్లలో వాటి సామర్థ్యం మేరకు దేవాదుల నుండి నీటిని ఎత్తిపోసి పూర్తిస్థాయిలో నింపాలన్నారు.

# చెయ్యి తడుపుతేనే పని జరుగుద్ది.....

• రైతులంటే అంత చిన్న చూపా....?

• రైతుల నుండి వసూళ్లకు కేరాఫ్ అడ్రస్‌గా ఒక్క లైన్మెన్ • విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వసూళ్లకు పాల్పడుతున్న లైన్మెన్ (జె ఎల్)



**తొలి అక్షరం/పర్వతగిరి నవంబర్ 7:** విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జే ఎల్ వసూళ్లకు పాల్పడుతున్నాడనే సంఘటనలు మండలంలో చోటు చేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ లైన్మెన్ (జె ఎల్) విశాంత్ రైతుల దగ్గర డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నాడని చౌటపెల్లి గ్రామానికి చెందిన సూర్నేని దామోదర్ రావు తండ్రి వీరయ్య ఆరోపించారు. దామోదర్ కు సంబంధించిన వ్యవసాయ భూమిలో ఉన్న విద్యుత్ స్తంభం దాదాపు రెండు నెలల క్రితం ఈదురు గాలులు వర్షాల సమయంలో చెట్టు విరిగిపడి స్తంభం విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని సదరు సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ విశాంత్ ను సంప్రదించాను. విరిగిన పోల్ ప్లేసులో కొత్త ఫోను చేయాలంటే 7000 వరకు డిమాండ్ చేశారు. రైతు దామోదర్ రావు ఆభేరాన్ని కాస్త తగ్గించి 5000 కి కుదుర్చుకున్నారు. విరిగిన పోల్ స్థలంలో కొత్త పోల్ నాటి కేబుల్ లను టైట్ చేయకుండా వేలాడే విధంగా అమర్చి వెళ్లారు. గాల్లో వేలాడుతున్న తీగలను చూసిన రైతు ఇలా ఉన్నా ఏంటి వాటిని టైప్ చేయండి అని అడిగితే అవి మేము ఎందుకు చేస్తాం మీరే చేసుకోవాలని లైన్మెన్ కోపంగా చెబుతున్నారని రైతు అన్నారు. అంతటితో ఆగకుండా 7000 చెప్తే 5000 ఇచ్చావు మిగతా 2000 ఇవ్వాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతు దామోదర్ రావు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రైతు వేడుకున్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొనాలి: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**తొలి అక్షరం/పరకాల, నవంబర్ 7 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొని విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డులో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని రూపకల్పన చేసి, ప్రతి కుటుంబం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల స్థితిగతులపై సమగ్ర నివేదిక తీసుకొని, రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే ప్రతి పథకంలో అర్హులను సులభతరంగా గుర్తించుటకు సమగ్ర సర్వే ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరెటర్లు, సూపర్వైజర్లు ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసుకొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, ఏసీపీ కిషోర్, మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సుష్మ, సిఐ క్రాంతి కుమార్, కౌన్సిల్ సభ్యురాలు బండి రాణి-సదానందం, కౌన్సిల్ సభ్యులు మార్క ఉమాదేవి-రఘుపతి, నాయకులు మడికొండ సంపత్, వివిధ శాఖల ఉద్యోగులు, 12వ వార్డు కాలనీవాసులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.